క్లుప్తంగా

స్టేటస్ కో తొలగింపు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని తిప్పర్తి రోడ్డులో గతంలో దళితులకు కేటాయించిన శ్మశానవాటిక స్థలంపై హైకోర్టు స్టేటస్ కో తొలగించిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ తెలిపారు. శుక్రవారం నకిరేకల్‌లో నిర్వహించిన సమావేశంలో కోర్టు జారీ చేసిన స్టేటస్ కో పత్రాలను ఆయన చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 ఏళ్లుగా దళితులు శ్మశానవాటికగా వినియోగిస్తున్న స్థలంపై ఒక వ్యక్తి హైకోర్టు నుంచి స్టేటస్ కో తెచ్చారని, నేడు కోర్టు ఆ స్టేటస్ కో తొలగించడంతో దళితులకే శ్మశానవాటిక దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల తాజేశ్వర్, వంటెపాక అంబేడ్కర్, గోసుకొండ రమేష్, నకిరేకంటి నిరంజన్, శ్రీను, వంటెపాక సతీష్, నక్షత్, లింగయ్య సురేష్, విక్రమ్ ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



మొక్కనాటుతున్న కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా హైదరాబాద్ రోడ్డులో డివైడర్ మధ్యలో ఆయన మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలన్నారు. ఇంట్లోని కుండీలు, కూలర్లలో నీళ్లు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్‌కుమార్, బి. వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సురిగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

నల్లగొండ టౌన్: మైనార్టీలకు సబ్సిడీ రుణాలను అందించాలని కోరుతూ శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సయ్యద్‌తాజుద్దీన్, షేక్‌చాంద్ పాషా, పెరిక అభిలాష్, వంటపాక యాదగిరి, దున్న లింగస్వామి, ముస్కు సంపత్, సద్దాం హుసేన్, కొప్పుల భానుప్రసాద్, అభినవ్, అంజద్, సయ్యద్, అక్బర్, ఖాదర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వరక్ష డే

మునుగోడు : మండల కేంద్రంతోపాటు కిష్టాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో బాలికలకు స్వరక్ష డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులపై ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్‌తో అవగాహన కల్పించారు. సీడీపీఓ కవిత, ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు సరస్వతి, రంగమ్మ, ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేష్, శ్రావ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

మునుగోడు : మండల కేంద్రం నుంచి కొరటికల్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయించినందుకు కొరటికల్ గ్రామ బీజేపీ నాయకులు పీఎం మోదీ, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బూడిద లింగయ్య యాదవ్, వేదాంతం గోపినాథ్, మందుల బీరప్ప పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐకి సన్మానం

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం పరిధిలోగల ఇందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ఇద్దరు వలంటీర్లను నియమించారు. వలంటీర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున పది నెలలపాటు వేతనాలు అందిస్తున్న గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం స్వప్న, వలంటీర్లు రాధిక, శిరీష, నాగమణి, నర్సింహా, జంగిలి శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంపీడీఓ

మర్రిగూడ : పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మెటీరియల్‌ను ఆయన అందజేసి మాట్లాడారు. అనంతరం పీఆర్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు చల్లం పాండురంగారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భిక్షమయ్య, కార్యదర్శి శిరీష, ఆకుల రఘుమయ్య, రమేష్, యాదయ్య, సులేమాన్, సుందరయ్య, మంజుశ్రీ, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాలలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి



మొక్క నాటుతున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి



ఇస్త్రీ పెట్టెలు అందజేస్తున్న పిల్లి రామరాజు



మునుగోడులో..



కేతేపల్లిలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు



కట్టంగూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య



చిట్యాలలో కేక్ కట్ చేస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మొక్కలు నాటారు. సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, కె.రాంబాబు, నరేందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాడ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో..

నల్లగొండ టూటౌన్ : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలోనల్లగొండ పట్టణంలో కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షంయాదవ్, పోలె వెంకటాద్రి, వెంకన్నయాదవ్, నారి నరసింహ, వెంకటాచారి, కర్నాటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

గుత్తా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గ్రూప్–4 అభ్యర్థులకు పంపిణీ చేశారు. టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ఎస్. వెంకటేశ్వర్‌రావు, మండడి మధుసూదన్‌రెడ్డి, కుంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, జాకటి మోషె, హన్ను, బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లి రామరాజు ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజుయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం గంధంవారిగూడెంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రక్తదాన శిబిరం నిర్వహించి కేక్ కట్ చేశారు. అదేవిధంగా పట్టణంలోని 150 రజక కుటుంబాలకు ఇస్త్రీ పెట్టెలు అందజేశారు. అక్కలాయిగూడెం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. బషీరుద్దీన్, బుల్లెట్ స్వామి, చిలుకరాజు చెన్నయ్య, చిక్కుళ్ల రాములు, శేఖర్, జాన్‌రెడ్డి, చిర్ర వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన రేగట్టె

రామగిరి(నల్లగొండ) : సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

తిప్పర్తి మండలంలోని మల్లేపల్లివారిగూడెం బేతనీయ బాప్టిస్టు చర్చిలో గల అనాథాశ్రమంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చకిలం అనిల్‌కుమార్, చకిలం సునీల్ కుమార్, కన్నారావు, వెలుగుపల్లి శ్రీనివాస్, జాకటి ఆనంద్, కత్తుల కొండయ్య పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రాజ్యంగా వర్ధిల్లుతోందని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు అన్నారు. నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కట్ చేసిన అనంతరం అన్నదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్ రాష్ట్రంగా పేరుతెచ్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ నగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ఆధ్వర్యంలో, ఎంపీడీఓ కార్యాలయంలో వేర్వేరుగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పూజర్ల శంభయ్య, ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, యానాల లింగారెడి, యేసు రత్నం, సైదులు, కొండయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో జెడ్పీటీసీ తరాల బలరాం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు కట్ చేశారు. నకిరేకల్ ఏఎంసీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపీపీ నూక సైదులు, పీఏసీఎస్ చైర్మన్ గడుసు కోటిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుర్రం సైదులు, పార్టీ మండల ప్రధానకార్యదర్శి వడ్డె సైదిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి కేక్ కట్ చేశారు. మాజీ ఎంపీపీ కొండె లింగస్వామి, సర్పంచ్‌లు ఐతగోని నారాయణ, పి.అంజయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభిమానులు, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు వేర్వేరుగా కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, దుబ్బాక పావని శ్రీధర్, సర్పంచ్‌లు బద్దం వరమ్మరాంరెడ్డి, గోసుల భద్రాచలం, మల్ల బాలకృష్ణ, మేడి పుష్పలత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, పసునూరి శ్రీను, మేక వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు బింగి కొండయ్య, సామ నరేందర్‌రెడ్డి, దాసరి రాజు, మాజీ సర్పంచ్‌లు సిద్దగోని స్వామి, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, కనకయ్య, పశుపతి, వేముల నర్సింహ, మట్టిపల్లి శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, మదాసు నర్సింహ తదితరులు ఉన్నారు.

కేతేపల్లి : మండలకేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు మొక్కలు నాటి కేక్‌కట్ చేశారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జటంగి ముత్తమ్మ, కట్ట శ్రవణ్, జాల వెంకట్‌రెడ్డి, జానకిరాములు, ఎంపీటీసీ బొజ్జ సుందర్ తదతరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కట్ చేశారు. ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నం లక్ష్మయ్యగౌడ్, జిట్ట చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూజర్ల శంభయ్య, కంచర్ల కృష్ణారెడ్డి, కాటం వెంకటేశం, మారం భిక్షంరెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, బుర్రి రవీందర్‌రెడ్డి, అయిలేష్, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న నేతృత్వంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔట్ పేషంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి పీహెచ్‌సీ ఆవరణలో మొక్క నాటారు. మండలంలోని ఆకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు. శాలిగౌరారం సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వామి, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ జానయ్యలు కట్ చేశారు. ఎంపీఓ సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు (గట్టుప్పల) : గట్టుప్పల మండల పరిధిలోని తేరట్‌పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సీఎం కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్తరాలు రాశారు. తమ పాఠశాలను మన ఊరు–మన బడి కార్యక్రమంలో ఎంపిక చేసినందుకు ఉత్తరంలో ధన్యవాదాలు తెలియజేశారు.



నల్లగొండలో అన్నదానం చేస్తున్న చాడ కిషన్‌రెడ్డి



మొక్క నాటుతున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న పిల్లి రామరాజు

ఎంపీ కోమటిరెడ్డిపై దాడి హేయమైన చర్య

కేతేపల్లి : శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకుల దాడి హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ అన్నారు. శుక్రవారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం వదులుకున్న వ్యక్తి కోమటిరెడ్డి అని, ఆయనపై బీఆర్‌ఎస్ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదన్నారు.

నల్లగొండ టౌన్ : శాలిగౌరారం మండలం ఇటుకులపాడు గ్రామంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు అనుచితంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ నిత్యం ప్రజలతో మమేకమవుతున్న కోమటిరెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు బాగాలేదన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో చారిత్రాత్మక శ్రీపార్వతిశంభులింగేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ఉత్సవ నిర్వాహకులు ముస్తాబు చేశారు. ఈ బ్రహ్మోత్సవాలు వావిలాల వేణునాథశర్మ, రామలింగయ్యశర్మ నేతృత్వంలో జరుగనున్నాయి.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



చెర్కుపల్లిలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో నూతన నిర్మించిన శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు రెండోరోజు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు పగిడిమర్రి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహ వాచనమ్, క్షీరదివాసం, జలాదివాసం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో దంపతులు యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నార్కట్‌పల్లి : లారీని కారు వెనుక నుంచి ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు జాతీయ రహదారిపై వెళ్తున్న కారు మార్గమధ్యలో ఏపీ లింగోటం వద్ద లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన మోహన్, ప్రజ్ఞ గాయాలపాలయ్యారు. చికిత్స నిమిత్తం వారిని స్థానిక కామినేని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నకిరేకల్ : పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



శాలిగౌరారం : ఆకారంలో..

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని చీమలగడ్డ ప్రాథమిక పాఠశాల, పాలెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పాలెం సర్పంచ్ ఏకుల కవితావిజయ్‌కుమార్, హెచ్‌ఎంలు వంటల వెంకటేశ్వర్లు, పోతుల భూపాల్, ఉపాధ్యాయులు తాటిపాముల నర్సింహమూర్తి, చామల నర్సయ్య, సునీత, యాదమ్మ, సుష్మా పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఆరెగూడెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం కే. ఉదయ, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, హేమలత, విజయసారథి, శ్రీనివాసులు, జంస్సునిసాబేగం పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని గుడివాడ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు మిర్యాల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు వీర్లపాటి శ్రీనివాసులు, వెంకటమ్మ, సత్యవతి, అమ్మాజి, శ్యామయ్య, సాజిద్‌ఖాన్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముద్దం నరసింహగౌడ్, ప్రిన్సిపాల్ ముద్దం స్వప్న, ఉపాధ్యాయులు పాశం స్వప్న, రమాదేవి, కళ్యాణి, సమీనా, లింగస్వామి, రాంబాబు, బింగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : మండలంలోని పామనగుండ్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు హెచ్‌ఎం రాధిక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవాచారి, విజయారాణి, షాహెద, అంజయ్య ఉన్నారు.

శాలిగౌరారం : మండలంలోని ఆకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శాలిగౌరారం జెడ్పీఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

రోగులకు బీపీ, షుగర్ కిట్ల పంపిణీ

నార్కట్‌పల్లి : బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఎన్‌సీడీ కిట్లను శుక్రవారం నార్కట్‌పల్లి, అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలు చేస్తున్నారని, అవసరం ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, ఎంపీడీఓ యాదగిరి, వైద్యాధికారులు సారాసుల్తానా, శ్రీనివాస్, బడుగు శ్రీరాములు తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బీపీ, షుగర్ నివారణ కిట్లను రోగులకు ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెనగోని సతీష్, ఎంపీటీసీ మాద యాదగిరి, వైద్యాధికారి శ్వేత, వైద్య సిబ్బంది ఉన్నారు.

మునుగోడు : మునుగోడులో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా బీపీ, షుగర్ మందుల కిట్లు పంపిణీ చేశారు. మునుగోడు ఎంపీపీ స్వామి సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీ శ్రావణి, నాగరాజుగౌడ్, వైద్యాధికారి జమీర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన వాళ్లు కళ్ల జోళ్లు పొందాలని 6వ వార్డు కౌన్సిలర్ కర్నాటి కర్నాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 6వ వార్డు పరిధి లిటిల్ ఫ్లవర్ కాలేజీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, ఏఎస్ఎం నళిని, సీఓ నర్సింహ, ఆర్పీ ఆవుల గీత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి ప్రారంభించారు. వెలిమినేడు పీహెచ్‌సీ వైద్యాధికారి నర్సింహ, డాక్టర్ లక్ష్మీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, వార్డు సభ్యురాలు పద్మకళ, హెల్త్ సూపర్‌వైజర్లు జయలక్ష్మీ, శ్యామల, ప్రశాంతి పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



స్టెల్లాను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

మర్రిగూడ : ఆంగ్ల భాషపై నిర్వహించిన పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన గంటెల విక్టోరియా స్టెల్లా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని స్టెల్లా, గైడ్ టీచర్ మంజుశ్రీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్టెల్లా జాతీయ స్థాయిలో కూడా అన్ని సబ్జెక్టుల్లో రాణించేవిధంగా ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. స్టెల్లాను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థులు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, బచ్చు రామకృష్ణ, పందుల యాదయ్యగౌడ్, బాలెం నర్సింహ, కొలుకులపల్లి యాదయ్య, ఐతరాజు హన్మంతు, చెరుకు శ్రీరాములు, రాపోలు యాదగిరి, ప్రధానోపాధ్యాయులు కె.భిక్షమయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల మరణాలు అరికట్టాలి



చెక్కు అందజేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

చండూరు : గీత వృత్తికి సాంకేతికత జోడించి వృత్తిదారుల మరణాలు అరికట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన గిరి సత్తయ్య (55) ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించి, గీతా కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు చొరవతో బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.25 వేల చెక్కును అందించారు. అనంతరం మాట్లాడుతూ మృతి చెందిన గిరి సత్తయ్య కుటుంబానికి రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి కృష్ణవేణి, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద మల్లికార్జునయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్, గురుజ నరసింహ గౌడ్, కందుల లింగస్వామి, ఎల్లంకి జయచంద్ర, గిరి లింగయ్య, వీరమల్ల అంజయ్య, గుణగంటి యాదయ్య పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల కేంద్రంలోని శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ మాడా కృష్ణమూర్తిశర్మ, మాడా ప్రభాకర్‌శర్మ, మాడా వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో ధ్వజారోహణం, సకల దేవతా ఆహ్వానం పూజలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ, ఉత్సవ కమిటీ గ్రామ భక్త బృందం సభ్యులు, సర్పంచ్ ఇడెం రోజా, దేవస్థాన అధ్యక్షుడు మాదగాని సత్తయ్య, ఉపాధ్యక్షులు చెరుపల్లి ఆంజనేయులు, పులిపాటి సత్తయ్య, కార్యదర్శి గంజి కృష్ణయ్య సహాయ కార్యదర్శులు బొల్లెపల్లి వెంకటేశం గౌడ్, బావండ్ల శ్రీనివాస్, కోశాధికారి కర్నాటి వెంకటేశం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.